# మీకు సేవ చేయడానికే వచ్చా

- ఎమ్మెల్యేగా గెలిపించండి.. మీ కోసం పనిచేస్తా
- ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తా
- కాంగ్రెస్‌కు గ్యారెంటీ లేదు.. బీఆర్ఎస్‌కు ఢోకా లేదు
- 24 గంటల బీఆర్ఎస్ కావాలో..? మూడు గంటల కాంగ్రెస్ కావాలో..? ప్రజలే ఆలోచించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- ఆరెపల్లి, సంకెపల్లి, రుద్రవరంలో ఇంటింటా ప్రచారం



వేములవాడ మండలం ఆరెపల్లిలో కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ రూరల్, నవంబర్ 1: 'మీకు సేవ చేయడానికే వచ్చా. నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ కోసం పని చేస్తా. ముంపు గ్రామాల సమస్యల కోసం ముందుండి కొట్లాడి పరిష్కరిస్తా' అని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రజలకు హామీ ఇచ్చారు. వేములవాడ మండలం ఆరెపల్లి, సంకెపల్లి, రుద్రవరంలో బుధవారం ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల చల్మెడ మాట్లాడారు. ముంపు గ్రామాల ప్రజల త్యాగాలు వెలకట్టలేనివని, మిగిలిపోయిన సమస్యలను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామీఇచ్చారు. ఇప్పటికే కొందరికి ఇండ్ల పరిహారం మంజూరైందని, కానీ, ఎన్నికల కోడ్ వల్ల ఇవ్వలేకపోతున్నామని చెప్పారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణలో మూడు గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నాడని, 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలో..? 3గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెసోళ్లు కావాలో..? ఆలోచించి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిత్యం తెలంగాణ ప్రజల గురించి ఆలోచించే ముఖ్యమంత్రి మనకు ఉండడం మన అదృష్టమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించడంతోపాటు సంక్షేమ పథకాలన్నీ మహిళలకే కేటాయించామని తెలిపారు. కాంగ్రెస్‌కు గ్యారెంటీ లేదని, బీఆర్ఎస్‌కు ఢోకా లేదని ధీమా వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించడంతో పాటు కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలని అభ్యర్థించారు. ఆయాచోట్ల చల్మెడకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, జడ్పీటీసీ మ్యాకల రవి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊరడి ప్రవీణ్, సర్పంచులు ఇటిక్యాల నవీనరాజు, జింక సునీత, ఊరడి రాంరెడ్డి, ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణస్వామి, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్



రుద్రవరంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు హరికృష్ణ కొడుకుకు ఆశీర్వాదం అందిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ

రావు, వైస్ ఎంపీపీ ఆర్‌సీరావు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేశ్, బుచ్చయ్య, హరికృష్ణ, నాయకులు బూర బాబు, పరశురాములు, జింక శ్రీధర్, శ్రీనివాస్, భూమేశ్, కనకయ్య, గట్టయ్య, వేణుగోపాల్‌రావు, భూమయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిడ్డా.. విజయం మనదే

- అండగా నిలిచిన రామన్నపేట మహిళలు
- బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కూతురు నిహారికకు మద్దతు



బీఆర్ఎస్ వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కూతురు నిహారికకు రామన్నపేట గ్రామంలో వీరతిలకం దిద్దుతున్న మహిళ

'బిడ్డా.. కేసీఆర్ సారు ఎన్నో మంచి పనులు చేసిండు. పేదలను ఆదుకుంటున్నడు. ఆ సారు మీ నాన్న చల్మెడ లక్ష్మీనర్సింహారావును దీవించి పంపిండు. మేమంతా అండగా ఉంటం. ఈ ఎన్నికల్లో కచ్చితంగా గెలిపించుకుటం. విజయం మనదే' అంటూ చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో మహిళలు వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మీనర్సింహారావు కూతురు నిహారికకు భరోసానిచ్చారు. బుధవారం ఆమె గ్రామంలో ప్రచారం చేయగా, సంపూర్ణ మద్దతు తెలిపారు.

*- చందుర్తి, నవంబర్ 1*

## మా ఆయనకు ఓటేయండి

- ఓట్లు అభ్యర్థించిన చల్మెడ సతీమణి సునీల



వేములవాడలో ఇంటింటా ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న చల్మెడ సతీమణి సునీల, చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్ మహేశ్

వేములవాడ, నవంబర్ 1: వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఓటేసి గెలిపించాలని ఆయన సతీమణి సునీల విజ్ఞప్తి చేశారు. బుధవారం వేములవాడ పట్టణంలోని 27వ వార్డులో కౌన్సిలర్ గోలి మహేశ్-రవళి దంపతులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. మహిళలకు బొట్టుపెట్టి సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి, కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. మా ఆయన లక్ష్మీనరసింహారావుకు భారీ మెజార్టీ అం దించాలని కోరారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు, ఆర్‌బీఎస్ పట్టణ కన్వీనర్ మల్లేశం, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, కో ఆప్షన్ సభ్యులు బాబున్, నాయకులు రామతీర్థపు రాజు, చేపూరి రవీందర్, గజానందరావు, సత్యనారాయణరెడ్డి, నర్సయ్య, గౌస్ బాబా, శ్రీనివాస్, మల్లేశం, మహేందర్‌యాదవ్, సంధ్య ఉన్నారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి: ఆర్డీవో

కలెక్టరేట్, నవంబర్ 1: జిల్లాలో రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి ఆనంద్‌కుమార్ సూచించారు. బుధవారం సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రాజకీయ పార్టీల నాయకులతో ఆర్డీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బహిరంగ సభలు, ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన 15 అంశాల గురించి వివరించారు. సువిధ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికల దృష్ట్యా నామినేషన్‌లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. సమావేశంలో బీజేపీ కైలాస్‌కుమార్, ఐఎన్‌సీ కళ్యాణ్‌చక్రవర్తి, టీడీపీ తీగల శేఖర్, ఏఐఎంఐఎం ముస్తఫా, వైఎస్‌ఆర్‌సీపీ కరుణాకర్, సీపీఐ నాగరాజు, సీపీఐ(ఎం) రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కోర్టు సీపీగా పెంట శ్రీనివాస్

గాంధీచౌక్, నవంబర్ 1: సిరిసిల్ల పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పెంట శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా జడ్జి ప్రేమలతను మర్యాదపూర్వకంగా కలిశారు. వీర్నపల్లి మండలం గర్జనపల్లికి చెందిన శ్రీనివాస్ 16 సంవత్సరాలుగా సిరిసిల్ల కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఆయన నియామకంపై సిరిసిల్ల న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు

## అవినీతి పాలనకు మారుపేరు కాంగ్రెస్



- బీఆర్ఎస్‌ను విమర్శించడం విడ్డూరం
- టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్
- తెలంగాణభవన్‌లో విలేకరుల సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకుడు అన్నల్‌దాస్ వేణు

సిరిసిల్ల టౌన్, నవంబర్ 1: అవినీతి పాలనకు మారుపేరు కాంగ్రెస్ అని దేశ ప్రజలందరూ చెబుతున్నారని టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ₹80వేల కోట్లతో కాళేశ్వరం నిర్మించగా, ప్రాజెక్టు నిర్మాణంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. భూమిని, ఆకాశాన్ని వదలకుండా చేసిన స్కాంలతో కాంగ్రెస్ అడ్రస్ లేకుండాపోయిందన్నారు. వారి పాలనలో జరిగిన స్కాంలపై వివరణ ఇవ్వకుండా, బీఆర్ఎస్ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గడిచిన తొమ్మిదిన్నర ఏండ్లల్లో హైదరాబాద్ ఎంత అభివృద్ధి సాధించిందో కాంగ్రెస్ నాయకులు వచ్చి చూడాలన్నారు. స్థానికంగా జరిగిన అభివృద్ధిని చూసి.. ఇతర రాష్ట్రాల కంపెనీలు తెలంగాణకు వస్తున్నాయన్నారు. మంత్రి కేటీఆర్ దార్శనికతతో అనేక ఐటీ కంపెనీలు తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల్లోకి వెళ్తున్న సందర్భంలో కేటీఆర్ విజయం ఖాయమని ప్రజలు చెబుతున్నారన్నారు. ముచ్చటగా మూడోసారి తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని ధీమా వ్యక్తం చేశారు. చెల్లని రూపాయి వంటి స్థానిక కాంగ్రెస్ నేత మాటలను ప్రజలు నమ్మబోరని తెలిపారు. అద్భుతమైన మెజార్టీని కేటీఆర్‌కు ప్రజలు అందించబోతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు అన్నల్‌దాస్ వేణు మాట్లాడుతూ, సిరిసిల్ల అంటేనే కేటీఆర్ అని ప్రజలు భావిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు కేటీఆర్ నాయకత్వంలో అభివృద్ధిని సాధించాయన్నారు. బీజేపీ సిరిసిల్ల అభ్యర్థి ₹16కోట్లు బ్యాంకులకు ఎగనామం పెట్టి, ప్రజాధనాన్ని అప్పనంగా మింగిందని విమర్శించారు. ఇలాంటి ఆర్థిక నేరగాళ్లను ప్రజలు గమనించి, డిపాజిట్ రాకుండా సిరిసిల్ల పొలిమేర వరకు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేసిన మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఆర్‌బీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం నర్సయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మ్యాన రవి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్, మానాల అరుణ్, బూర విష్ణు, వెంకట్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మేళనాన్ని సక్సెస్ చేయండిచేయండి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్



విద్యార్థి, యువజన నాయకులతో మాట్లాడుతున్న వినోద్ కుమార్

వేములవాడ, నవంబర్ 1: విద్యార్థి యువజన సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర స్థానిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ కోరారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించబోయే యువజన సమ్మేళనం సన్నాహక సమావేశంలో భాగంగా బుధవారం వేములవాడలోని చల్మెడ నివాసంలో వినోద్‌కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ విద్యార్థి, యువజన విభాగం నాయకులతో చర్చించారు. ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసేందుకు విద్యార్థి, యువజన విభాగం నాయకులు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, మంద రాజేందర్, వనపట్ల సందీప్ రెడ్డి, నరేశ్ పటేల్, అజ య్, పోతు అనిల్, బూర రాజశేఖర్, ముష్ణం జీవన్‌గౌడ్, కడతాల వెంకటేశ్, జిల్లా రాజు, ఉపేందర్, రాజేశ్, వేణు, అరుణ్‌కుమార్, అంజి, దిలీప్ ఉన్నారు.